PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి... చదివించండి...

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 28, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 18 - మార్చి - 2026 , వెల రూ.5/-

### మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి"



ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారు

ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!: షర్మిల

ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు


### నేటి నుంచి జూన్ నెల శ్రీవారి దర్శన టికెట్ల కోటా విడుదల.. పూర్తి షెడ్యూల్ విడుదల



శ్రీవారి దర్శనానికి ప్లాన్ చేసుకునే భక్తులు ఈ తేదీలను గమనించి, ముందుగానే టికెట్లు బుక్ చేసుకోవాలి

మార్చి 18: సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన

### దత్తత తల్లులకు సుప్రీంకోర్టు ఊరట... పితృత్వ సెలవులపైనా కీలక ఆదేశాలు



పితృత్వ సెలవులను ఒక సామాజిక భద్రతా ప్రయోజనంగా గుర్తిస్తూ ప్రత్యేక చట్టం తీసుకురావాలి

దేశవ్యాప్తంగా ఉద్యోగుల హక్కులపై జరుగుతున్న చర్చలో ఒక ముఖ్యమైన పరిణామం

## మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క

తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ



మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే

అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలి

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి మిగతా.. 2లో

# అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్

## గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్

- వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం
- ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం
- మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు



తాడేపల్లి : గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మిగతా.. 2లో

### ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



- అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు
- నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు
- యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి మోసపూరిత ప్రకటనలు ఇస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

## రూ.45 కోట్లు ప్రభుత్వం విడుదల

అమరావతిలో కొత్తగా హజ్ హౌస్ నిర్మాణం చేపడతాం

ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీని గంటల వ్యవధిలోనే నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి గత ఆరు నెలల బకాయిలను నేరుగా జమ

రాష్ట్రంలోని 5,000 మసీదులలో సేవలందిస్తున్న వారికి ఈ బకాయిలను ఒకేసారి క్లియర్




అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇమామ్‌లు, మౌజన్‌లకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రకటించిన విధంగా వారి మిగతా.. 2లో

## రేవంత్ తొలి సంతకం ఫైలు ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా?

అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా ఒక్క గ్యారంటీకి కూడా ఆ దిశగా అడుగులు పడలేదు

'ఆరు గ్యారంటీలు', వాటి చట్టబద్ధతపై ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఆ 'తొలి సంతకం' ఫైలు ఇప్పుడు ఎక్కడ ఉందో ఎవరికీ తెలియడం లేదు

ఆ మాయమైన ఫైలును వెతికి పట్టుకోవడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక విచారణ బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంధించిన విమర్శనాస్త్రాలు సభలో సెగలు పుట్టించాయి. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీలు', వాటి చట్టబద్ధతపై ఆయన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా.. 2లో

## ప్రధాని మోదీ దేశానికి నిజమైన సంరక్షకుడు

వరుణ్ గాంధీ ప్రశంసలు

బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం

"మీ వ్యక్తిత్వంలో అద్భుతమైన పితృ వాత్సల్యం, రక్షణ భావన ఉన్నాయి

మీతో భేటీ అయిన తర్వాత, మీరే ఈ దేశానికి, ప్రజలకు నిజమైన సంరక్షకుడనే నా నమ్మకం మరింత బలపడింది'



ఢిల్లీ: బీజేపీ నేత, పిలిభిత్ ఎంపీ వరుణ్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశానికి, దేశ ప్రజలకు మోదీయే నిజమైన సంరక్షకుడు అని ఆయన అభివర్ణించారు. ఇటీవల తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాని మోదీని కలిసిన వరుణ్, ఈ భేటీ తనకు లభించిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. మిగతా.. 2లో



### వాళ్లంతా అడ్డంగా దొరికినా.. బాబు నో యాక్షన్: వైఎస్ జగన్

- "పుట్టా మహేష్‌తో మొదలై... పుట్టా మహేష్‌తో ఆగిపోలేదు..
- డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డాడు
- "ఒక పాలకుడిగా ఆయన వ్యవహరించలేదు. తప్పు చేసిన వారిపట్ల తయన చర్యలు తీసుకోలేదు
- కోనేటి ఆదిమూలం మహిళ మీద దారుణమైన లైంగిక దాడిచేస్తే పంచాయితీ చేశారు

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా: నారా లోకేశ్

కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉంది



- భోజనంలో ఏమైనా సమస్యలుంటే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు
- ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన ఆకస్మిక తనిఖీ మిగతా.. 2లో

# 20న అసెంబ్లీ ఉభయ సభల్లో బడ్జెట్

## మూడు పండుగలు, రెండు ఆదివారాల్లో సభకు సెలవులు?

- ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం
- రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం
- 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ
- 23 నుంచి 30వ తేదీ వరకు పద్దులపై చర్చ



హైదరాబాద్: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 30వ తేదీ వరకు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ నెల 20న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి ఆయా ప్రతిపాదనలపై చర్చిస్తారు. అలాగే ఈ నెల 30న ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదించాలని సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత సభ వాయిదా పడింది.

షెడ్యూల్ ఇలా..

బుధవారం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చిస్తారు. ఈ నెల 19న ఉగాది పర్వదినం నేపథ్యంలో విరామం ప్రకటించి 20న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెడతారు. రంజాన్ పండుగ నేపథ్యంలో 21, 22 తేదీల్లో సభకు విరామం ప్రకటించి 23 నుంచి బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26న శ్రీరామనవమి పండుగ సందర్భంగా సభకు విరామం ఉంటుంది. 27 నుంచి 30వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించి బడ్జెట్ పద్దులతో పాటు ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చించి ఆమోదిస్తారు. మిగతా.. 2లో

## శ్రీ సీతారాముల ఆలయాన్ని దర్శించుకున్న తహసీల్దార్





పులిచెర్ల, మార్చి 17,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీ, మిట్టమీదరాచపల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రుల ఆలయాన్ని పులిచెర్ల మండల తహసిల్దార్ జయసింహ మంగళవారం దర్శించుకున్నారు ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు , సిబ్బంది సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం తహసీల్దార్ అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల శ్రేయస్సు,మండల అభివృద్ధి కోసం దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంతకుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జిల్లాలో గృహానిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**-కృష్ణాజిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ**



మచిలీపట్నం మార్చి 17 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని మీకోసం సమావేశ మందిరంలో గృహ నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మండలాలు, పురపాలికల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత 20 రోజులుగా గృహ నిర్మాణ పనులు పురోగతి పరిశీలిస్తే 844 గృహాలు దశల వారి మార్పు జరిగాయని, అందులో 306 గృహాలు పైకప్పు స్థాయి నుండి రూఫ్ క్యాస్ట్ స్థాయికి చేరుకున్నాయన్నారు. ఆ ప్రకారం 16,515 ఇళ్లకు గాను ఇంకను 16,209 ఇల్లు నిర్మించాల్సి ఉందన్నారు.గృహ నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. దశలవారీగా పనులు పూర్తయిన తర్వాతనే సంబంధిత గృహ నిర్మాణాల బిల్లులు లబ్ధిదారులకు చెల్లించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు కాకుండానే ముందుగా చెల్లించరాదని స్పష్టం చేశారు. ఎవరికైనా చెల్లింపులు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని రావాలన్నారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పి డి ఎం ఎన్ రాణి, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సమగ్ర శిక్ష ఏపిసి కుమిదిని సింగ్, టిడ్కో పీవో చిన్నోడు, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్,నజీర్, గృహ నిర్మాణ సంస్థ ఈఈలు బుచ్చిబాబు, శివప్రసాద్ పలువురు ఎంపీడీవోలు, డిఈఈలు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి ఎంపికైన

**గుడివాడ వాసి ఎస్.ఐ ఎం.శ్రీనివాస ప్రసాద్**

**ఉగాది సేవా పతకానికి ఎంపికైన శ్రీనివాస్ ప్రసాద్ ను అభినందించింది గుడివాడ ప్రముఖులు, సామాజికవేత్తలు**





గుడివాడ, మార్చి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ పట్టణం చౌదరి పేటకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం .శ్రీనివాస ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉగాది ఉత్తమ సేవా పతకానికి ఎంపికయ్యారు. 1984 లో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరిన శ్రీనివాస ప్రసాద్ 2010 లో హెడ్ కానీ స్టే బుల్ గా , 2014 లో ఎ. ఎస్. ఐ. గా 2020 లో సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుత సిఐడి విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు.గుడివాడలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో దీర్ఘకాలం పనిచేసిన ఆయనకు రాజకీయ ప్రముఖులు, పట్టణ ప్రముఖులు, సామాజిక, మీడియా సంస్థల ప్రతినిధులతో స్నేహ సంబంధాలు ఉన్నాయి.47 ఏడేళ్ల శ్రీనివాసరావు 2020లో రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పతాకం , పోలీస్ శాఖ నుండి 103 రివార్డులు అందుకున్నారు. నిన్న ప్రకటించిన ఉగాది పుష్కరాలు ఆయన సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల పట్టణంలోని సామాజికవేత్తలు హార్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు శుభవార్త.. 50 శాతం రాయితీ

అమరావతి మార్చి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ఆస్తి పన్ను బకాయిలు పెరిగిపోయిన నేపథ్యంలో బకాయిల వసూలు కోసం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఇప్పటి వరకు పేరుకుపోయిన ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో నెంబర్ 58ని విడుదల చేశారు.దీని ప్రకారం ఈ నెల 31 తేదీలోగా బకాయిలు పూర్తిగా చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీ లభిస్తుంది. ఇప్పటికే వడ్డీతో కలిపి పన్ను చెల్లించిన వారికి తదుపరి బిల్లులో ఆ మినహాయింపు మొత్తాన్ని సర్దుబాటు చేసి ఇస్తామని జీవోలో స్పష్టంగా పేర్కొన్నారు.

## దాతృత్వ గుణాన్ని అందరూ అలవర్చుకోవాలి..!

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి మార్చి 17 ;నేటి శుభోదయ :దాతృత్వం గుణాన్ని అందరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక 9వ వార్డు నందు పీపుల్ ఇన్ నీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీటి అవసరాల తీర్చేందుకు ఏర్పాటు చేస్తున్న నూతన బోర్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావాలని కోరారు. అంత్యోదయ వర్గాల అభ్యున్నతిలో సామాజిక సేవ సంస్థల విశేష పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. పేద ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ముందుకు వచ్చిన సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటాం

**-పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్**



పెడన, మార్చి 17( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విద్యార్థులకు రుచి,శుచికరమైన భోజనం, అందించాలి నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు.పెడన నియోజకవర్గం: పెడన మండలం ఊరిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈరోజు విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయానికి ఎవ్వరికీ తెలియకుండా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశించారు లేదంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత భోజనాలు చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ విద్యా బోధన విషయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే టీచర్ల కొరత గురించి ఉపాధ్యాయులను అడిగారు టీచర్ల కొరత, ఇతర సమస్యల గురించి ఒక రిపోర్ట్ కాపీ ఇవ్వాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు.



# పేదరికాన్ని జయించి, ఎక్సైజ్ ఎస్సై కొలువు సాధించి

**- గ్రూప్-2 సాధించిన అంగన్వాడీ టీచర్ కుమార్తె**

**- కష్టాల్లోంచి పుట్టికొచ్చిన "దీప్తి" సక్సెస్ స్టోరీ**



ఖమ్మం, ఏలూరు, నేటి శుభోదయ ::: పేదరికాన్ని జయించి చాలామంది ప్రభుత్వ కొలువులు సాధిస్తున్నారు. వారి సక్సెస్ స్టోరీలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. అయితే మనం చెప్పుకోబోయే అమ్మాయి గ్రూప్-2 తొలి ప్రయత్నంలోనే సాధించిన తీరు కంటతడి పెట్టిస్తుంది. కష్టాలన్నీ కట్టకట్టుకుని వెంటాడినా కష్టపడి చదివి అనుకున్నది సాధించింది.చదువు విలువ చాటి చెప్పింది..తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం దామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతపర్తి దీప్తి ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికై మంగళవారం బాధ్యతలు స్వీకరిస్తుంది. ఆ చిన్నారి పడ్డ కష్టాలు మాటల్లో చెప్పలేనివి.తండ్రి రాజు(ఇస్సాక్)ఏడో తరగతి మాత్రమే చదివాడు.తల్లి సుమలత పదో తరగతి చదివి అంగన్ వాడీ టీచర్ గా పనిచేస్తుంది. దీప్తి తో పాటు డిగ్రీ చదువుతున్న మరో చెల్లెలు ఉంది. తండ్రి ఇస్సాక్ కు ఆరోగ్యం అంతంతమాత్రమే.ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ మందులుతో కాలం గడుపుతున్నారు.బరువు పనులు చేయకూడదు. అందుకునే టైలర్ గా పనిచేసేవారు. ఆ వృత్తికి ఆదరణ లేకపోవడంతో ఓ ఫైనాన్స్ కంపెనీ వద్ద పనిచేస్తున్నారు. ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు.రెండు ఫోర్షన్ల చిన్న ఇంటిలో రాజు అతని తమ్ముడు కుటుంబాలు ఉంటున్నాయి.

### - ఆ రూ.500ల ప్రోత్సాహం ముందుకు తీసుకెళ్లింది

దీప్తి చదువు ఒకటి నుంచి పది వరకు దామిరెడ్డిపల్లి కి సమీపంలో ఉన్న వీరవరం ఎలిమెంటరీ, హైస్కూల్లో సాగింది. అయితే ఏడో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిందని ఆ అమ్మాయికి ఓ దాత రూ.500 లు ప్రోత్సాహం ఇచ్చారు. అది ఆ కుటుంబానికి ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. చదువుకుంటే ఇలాంటి ప్రోత్సాహం ఉంటుందని తల్లిదండ్రులు చదివించడం కొనసాగించారు. హైస్కూల్లో పదవతరగతి మంచి మార్కులతో పాస్ అయ్యింది. దీంతో ఇంటర్మీడియట్ కడియం వాగ్దేవి అనే చిన్న జూనియర్ కాలేజీలో చదివింది.అంటే కడియం లో ప్రభుత్వ కళాశాల లేదు. ఇంటర్మీడియట్ లో కూడా మంచి మార్కులు సాధించడంతో డిగ్రీ చదవడానికి ముందుకు వచ్చింది. సరే ఏదొకటి అవుతుందని డిగ్రీ చదవడానికి తల్లిదండ్రులు ఒప్పుకున్నారు. రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీలో బిఎస్సి కంప్యూటర్స్ చదివింది.2020 సంవత్సరంలో డిగ్రీ పూర్తయింది.పూర్తి అయ్యిందని చెప్పుకున్నంత సులభంగా మాత్రం కాదు.తన ఊరి నుంచి వీరవరం కిలోమీటర్ నడిచి వెళ్లాలి.అక్కడ నుంచి ఆటోలో కడియం చేరుకోవాలి.అక్కడ కనబడతాయి ఆర్టీసి బస్సులు.అంటే దీప్తి ఊరు నుండి సర్వీసు ఆటోలు కూడా నేరుగా ఉండవు.ఇంత కష్టపడి చదివిన తర్వాత ఏమి చెయ్యాలి..? అందరూ పెళ్ళి చేసేయమని ఒక్కటే వత్తిడి.అయితే ఆ అమ్మాయి మాత్రం ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తానని పట్టుదల.

### - రూ.4 వేలుకు స్కూల్ వాలంటీర్ గా చేరి

ప్రభుత్వం ఉద్యోగం సాధిస్తానని పట్టుదలతో ఉన్న దీప్తి కుటుంబం పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్ట్ లో చేరింది. నెలకు రూ.4వేలు జీతం. ఆ జీతం డబ్బులతో పుస్తకాలు కొని చదవడం ప్రారంభించింది. అమ్మాయికి చదువుపై ఉన్న పట్టుదలను చూసిన తల్లిదండ్రులు ఇంట్లో ఏ పని చెప్పకుండా చదువుకోడానికే అవకాశం ఇచ్చేవారు. ఓ పక్కన పిల్లలకు పాఠాలు చెపుతూ మరో పక్కన చదవడంపై దృష్టి పెట్టింది. తన లక్ష్యం ఏకంగా సివిల్స్ వైపుకు వెళ్ళింది. అది కొట్టడం అంటే ఆసామాషి విషయం కాదని తనకు తెలియందేమి కాదు.2021,22 రెండు సంవత్సరాలు స్కూల్లో పనిచేస్తూనే చదువు సాగించింది. అయితే రోజురోజుకు చదువు తపన విపరీతంగా పెరిగిపోతుంది. కాని గైడ్ లైన్స్ ఇవ్వడానికి తన బంధుమిత్రులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించిన దాఖలాలు లేవు. ఈ పరిస్థితుల్లో విశాఖపట్నం ఆర్ సి రెడ్డి ఐఏఎస్ కోచింగ్ సెంటర్లో చేరితే సాధిస్తావని కడియంకు చెందిన కంప్యూటర్ సెంటర్ యజమాని లావేటి రాధాకృష్ణ అతని సోదరులు ప్రోత్సహించారు. అందుకు తల్లిదండ్రులు అంగీకరించారు. కొంచెం కొంచెం కూడబెట్టుకుని సమకూర్చుకున్న బంగారు వస్తువులు తాకట్టు పెట్టి కోచింగ్ సెంటర్లో చేర్చారు. కోచింగ్ సెంటర్లో చేరినంత మాత్రాన ఉద్యోగాలు వచ్చేస్తాయని గ్యారెంటీ ఏమీ ఉండదు. అక్కడ కూడా కష్టపడే చదివితేనే సాధించగలుగుతారు. అయితే డబ్బు విలువ తెలిసిన దీప్తి ఆ కోచింగ్ సెంటర్ లో ఏ క్షణాన్ని వదిలిపెట్టలేదు. ఓ పక్క క్లాసులు కి వెళ్తూనే మరోపక్క రేయింబవళ్ళు చదువుతూనే ఉంది. చదవడం అంటే గదిలో మిగిలిన విద్యార్థులు ఉన్నప్పుడు రాత్రి అంతా లైట్ వేసుకుంటానంటే కుదరదు కదా. అయితే ఈ అమ్మాయి రాత్రి వేళ్లతో ఆరుబయట చలిలో దుప్పటి కప్పుకుని అలా చదివుతూనే ఉండేది.పండుగల సెలవులకు అందరూ ఇంటికి వెళ్లినా తను మాత్రం హాస్టల్లో ఉంటూ చదివేది. ఈ అమ్మాయి పట్టుదల చూసి అక్కడ వార్డెన్లు ఆశ్చర్యపోయేవారు.దగ్గరికి పిలిచి నువ్వు కచ్చితంగా సాధిస్తావని మనస్ఫూర్తిగా దీవెనలు ఇచ్చేవారు.

### ఏడు సెకన్లల్లో చేజారిన ఎస్సై ఉద్యోగం

2023లో జరిగిన సబ్ ఇన్స్పెక్టర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించింది. అయితే ఫిజికల్ పరీక్షలలో 1600 మీటర్ల రన్నింగ్ లో ఏడు సెకన్లు ఆలస్యంగా చేరుకోవడం వల్ల ఆ ఉద్యోగం చేజారింది. ఆ సమయంలో వర్షం రావడం ఆ వర్షంలో ఎప్పుడూ రన్నింగ్ ప్రాక్టీసు చేయకపోవడం వల్ల సాధించ లేకపోయింది. కాని మరింత పట్టుదల పెరిగింది.ఆ పట్టుదల గ్రూప్-2 సాధించడానికి దోహద పడింది.ఎక్సైజ్ ఎస్సై గా ఎంపికైన దీప్తి మంగళవారం కాకినాడలో రిపోర్ట్ చేస్తుంది. అనంతరం ట్రైనింగ్ కి వెళుతుంది. అయితే తన కుమార్తె ఈ ఉద్యోగం సాధించిందనే నిజం నుంచి తల్లిదండ్రులు బయటకు రాలేకపోతున్నారు.ఎందుకు చెప్పడం అంటే దీప్తి తండ్రి ఇస్సాక్ చాలా మాటలు పడ్డారు. ఆయన బందువులు,స్నేహితులు మీ అమ్మాయిని ఏదో చదివిస్తున్నావంట...అలాంటివి మన పేటలో వాళ్లకు రావు. డబ్బు, రాజకీయ పలుకుబడి ఉన్నవారికే వస్తాదని వాదిస్తుంటే ఎక్కడో భయం వెంటాడేది.ఇద్దరు అమ్మాయిలతో జీవితాన్ని ఎలా నెగ్గుకు రావాలనే బెంగ పట్టుకునేది.

### - గ్రూప్-2 సాధించినా ఎవరికి చెప్పుకోలేదు

ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే జనవరిలో అందరితో పాటే దీప్తి గ్రూప్-2 కి ఎంపికైది.కాని ఉద్యోగంలో చేరే వరకూ ఎవరికి చెప్పకూడదని నిర్ణయించుకున్నారు. అందుకునే ఈ విషయం ఇప్పటి వరకూ ఎవరికి తెలియదు.మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రెండేళ్ళ క్రితం వరకూ ఈ అమ్మాయికి టచ్ ఫోన్ లేదు. అయితే యూట్యూబ్ ద్వారా కొంత సమాచారం తెలుసుకోవడానికి దోహద పడుతుందని కంప్యూటర్ సెంటర్ రాధాకృష్ణ ఓ ట్యాబ్ ను ఇచ్చారు.చివరిగా ఆశ్చర్యం కలిగించే పేదరికం విషయం తెలుసుకుందాం. గ్రూప్-2 పరీక్ష రాసిన తరువాత ఫలితాలు రావాల్సి ఉంది. గత సంవత్సరం ఇదే రోజుల్లో దీప్తి రోజుకు రూ.500 పనికి వెళ్లింది. ఆ పని ఏంటంటే ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు దిద్దుతారు కదా వారికి సహాయం చేయడానికి. అంటే పేపర్ల కట్టలు లోపల నుండి తేవడం, రుద్దిన పేపర్లు తిరిగి కట్టలు కట్టి లోపల పెట్టడం వంటివి నెల రోజులు పాటు రాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కాలేజిలో పనిచేసింది. ఇప్పుడు ఎక్సైజ్ ఎసై ఉద్యోగం సాధించింది. అంటే తను పేదరికాన్ని ఎలా జయించింది అని చెప్పడానికి ఇవి ఉదాహరణలు మాత్రమే.తన కృషి,పట్టుదల నేటి తరానికి ఎంతో ఆదర్శం. తల్లిదండ్రులు చెమట చుక్కలతో చదివితే ఫలితం ఇలా ఉంటాదని దీప్తి చాటి చెప్పింది.

### - గ్రూప్ -1 సాధించాలనే లక్ష్యం

అయితే తాను గ్రూప్-1 సాధించాలనే లక్ష్యంగా పెట్టుకున్నానని దీప్తి చెబుతుంది. ప్రస్తుతం ఆ అమ్మాయి విజయవాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్లో చదువుకుంటుంది. కొద్ది నెలల క్రితం పరీక్షలు రాసి ఆ సీటు ఉచితంగా సాధించింది.ఓ పక్క ఉద్యోగం చేస్తూనే తన లక్ష్యం నెరవేర్చడానికి ప్రయత్నిస్తూ ఉంటానని ధీమా వ్యక్తం చేస్తుంది.తనను చదివించడానికి తల్లిదండ్రులు పడ్డ కష్టాలు జీవితాంతం మరువలేనని దీప్తి తెలిపింది.

# విస్సన్నపేట మండల తెల్లదేవరపల్లి సిఎస్ఐ ఫారీస్ చర్చితో పుల్లారావు అలియాస్ పౌలుకి ఎలాంటి సంబంధం లేదు



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) విస్సన్నపేట మండలం సిఎస్ఐ సంస్థ డీనరీ ఛైర్మెన్ కలపాల బాబురావు మరియు తెల్లదేవరపల్లి అధికారిక చర్చి ఫాస్టర్ ప్రసాద్ ఇచ్చిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెల్లదేవరపల్లి చర్చి విషయంలో వివిధ మధ్యమాలలోనూ అధికారిక కార్యాలయంలో చేస్తున్న అనధికారికారిక ఆరోపణలు హేయం అని తెల్లదేవరపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు సిఎస్ఐ గురించి దుష్ప్రచారం చేస్తూ చర్చి యొక్క పరిచర్య వ్యవహారాలకు అడ్డుపడుతూ సంస్థ యొక్క అధికారికంగా పత్రం ద్వారా నియమించడిన వ్యక్తి ఫాస్టర్ ప్రసాద్ ను పరిచర్య చెయ్యనీయకుండా తనపై పరుశ పదజాలాంతో భౌతిక దాడికి దిగుతూ అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేస్తున్న పుల్లయ్య అలియాస్ పౌలు అనే వ్యక్తి మూర్ఖపు ఆలోచతో తన వెంట కొందరు దుండగులను వెంట పెట్టుకొని చర్చికి ఉన్న కరెంట్ మీటర్లు ధ్వంసం చేసి ఇష్టాను సారంగా వ్యవహారిస్తూ విధులకు ఆటకపరచటమే కాకుండా చర్చిని ఆక్రమించుకునే దురద్దేశంతో ఫాస్టర్ ప్రసాద్ ను షర్ట్ కలర్ పట్టుకొని ఆటలాకుతలం చేసి చర్చి నుండి బయటకు గేంటేసి రాక్షసత్వం చేస్తూ సిఎస్ఐ సంస్థ యొక్క యజమాన్యం చెప్పిన మాటలను కూడా గౌరవించకుండా పెడచెవిన పెడుతూ చర్చితో తనకి ఎలాంటి సంబంధం లేనప్పటికి వ్యక్తి గత సౌలాభం కోసం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి అలాగే పోలీస్ వారి దృష్టికి తీసుకురావటం జరిగిందనీ తమ రక్షణ చర్చి దగ్గర కొరకు సి సి కెమెరాలు ఏర్పాటు చేస్తుంటే అడ్డుకొని విశాక్షణ రహితంగా వ్యవహరించారని ఈ చర్చి యొక్క పూర్తి వివరాలను మీడియా సమక్షంలో వెల్లడించటం కోసం మీడియా సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని తెలియచేసారు వారు చెప్పిన వివరాలను సంబంధిత అధికారిక పత్రాలతో అన్ని విషయాలకి సంబంధించిన పత్రాలు మీడియా ముందు ఉంచటం జరిగింది తెల్లాదేవరపల్లిలో ఈ దేవాలయం 120 సంవత్సరాలుగా సిఎస్ఐ సంస్థ ద్వారా నిర్వహిస్తూ వస్తుందని ఆనాటి బిషఫ్ రెవరెండ్ సామ్యూయల్ శంకుస్థాపన చేసి అంకురార్పణ చేసి ప్రార్ధన చేస్తూ ఉండగా మందిరం సిధిలమౌతున్న విషయాన్ని ఆ గ్రామ సంఘ కాపరి అబ్రహం అప్పటి బిషఫ్ కి తెలుపగా అప్పటి వారు అంగీకరించి నూతన నిర్మాణం చేయుటకు అంగీకారం తెలియచేయటంతో నిర్మాణం చేశారు ఈ క్రమంలో04/09/2012 వ సంవత్సరములో సంఘస్తుల ఆమోదంతో సిఎస్ఐ రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందని అప్పటి నుండి ఈ దేవాలయం చర్చి అఫ్ సౌత్ ఇండియా అసోశేషన్ విజయవాడ ప్రాఫార్టీ సెక్రరీ సింగవరపు బాబు విక్టర్ సన్ అఫ్ సుదర్శనం మచిలీపట్నం వారికి రిజిస్ట్రేషన్ చేశారని అప్పటి నుండి ఈ స్థలంలో నిర్మించిన నిర్మాణ మందిరం చర్చిగా కొనసాగుతూవస్తుందని,ఈ చర్చికి సంబందించిన పత్రాలు కూడా భద్రంగా ఉన్నాయని జార్జ్ కోరిలియాస్ జాషువా కుమారి చేతులమీదుగా మందిర ప్రతిష్ట చేయగా స్థానిక నేత అప్పటి మాజీ శాసన సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఇది పూర్తిగా సిఎస్ఐ సంస్థ అదీనంలో కొనసాగుతున్న తరుణంలో ఆ ప్రక్రియలో భాగంగా ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్కరిని పరిచర్య చేయుటకు సంస్థ యొక్క నిబంధనల ప్రకారం పరిచారికులుగా సంస్థ ఎవరినైతే ఏర్పాటు చేస్తుందో వారే ఆ చర్చి నందు పనిచేస్తూ అధికారికంగా కొనసాగుతూ ఉంటారని సంస్థ అధికారిక పత్రం కలిగిన వారిని నియమిచాలని గ్రామంలోని సంఘస్తులు కోరగా ఎవేజలిస్టు అయిన ప్రసాద్ ను నియమిస్తూ 21/01/2026 న ఏర్పాటు చేయటం జరిగిందని ఇది ఇలా ఉండగా పుల్లయ్య అలియాస్ పౌలు అనే వ్యక్తి చర్చి దగ్గర అనధికారికంగా ప్రార్ధనా పరమైన పనులకు సహకారిగా మందిర శుద్రత కొరకు కొనసాగుతూ వస్తున్నారని వాఖ్యం చెప్పటానికి ఎలాంటి తర్ఫీదు పొదలేదని 10 వ తరగతి వరకు మాత్రమే విద్యా అర్హత కలిగి ఉన్నారని పరిచర్య చెయ్యాలి అంటే శిక్షణ ఉండాలని ఇందుకు కావసిన ఏ ఒక్క అర్హత లేకుండా తనకి లేదని చర్చి ని స్థలాన్ని ఆక్రమించుకోవాలి అనే దురుద్దేశంతో అల్లరి మూకని వెంటబెట్టుకుని ఉద్దేశపూర్వకంగా ఫాస్టర్ ప్రసాద్ ను సక్రమంగా పనిచేయకుండా అడ్డుపడుతూ పరిచర్యకు ఆటంకం కలిగిస్తున్న పుల్లయ్య అలియాస్ పౌలుపై తగు చర్య తీసుకోవాలని ఆయన కోరారు.

# సమైక్యత, సేవా భావానికి ప్రతీక రంజాన్

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-షాహి మసీదులో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాము..**

**మైనార్టీ నేతలతో కలిసి ఇఫ్తార్ విందును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-దశాబ్దాల చరిత్ర కలిగిన షాహి మసీద్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు: కమిటీ పెద్దలు**

**-ఐక్యంగా ముందుకు సాగే ముస్లిం సోదరుల అభ్యున్నతికి నా సంపూర్ణ సహకారం ఉంటుంది: ఎమ్మెల్యే రాము**



గుడివాడ మార్చ్ 17( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సమైక్యత, సేవా భావానికి ప్రతీక రంజాన్ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. గుడివాడలో ఐక్యంగా ముందుకు వచ్చే ముస్లిం సోదరుల అభ్యున్నతికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు.గుడివాడ పట్టణం 17వ వార్డులో ప్రాచీనమైన శాశీ మసీదులో రంజాన్ ప్రార్థనలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రాము, కూటమి నేతలను సత్కరించగ అనంతరం మత గురువులు చేసిన ప్రార్థనాల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదు ప్రాంగణంలో జరిగిన అభివృద్ధి పనుల ఫోటో ప్రదర్శనను మైనార్టీ నేతలు ఎమ్మెల్యే రాముకు చూపించారు.రంజాన్ ఉపవాస విరమణలో భాగంగా షాహి మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందును మైనార్టీ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం చిన్నారులతో కొద్దిసేపు ఎమ్మెల్యే రాము సరదాగా ముచ్చటించారు. 2వందల ఏళ్ల చరిత్ర కలిగిన షాహి మసీదు అభివృద్ధికి నిధులు మంజూరు చేయడమే కాకుండా అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే రాముకు కమిటీ పెద్దలు ధన్యవాదాలు తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు చేసే ఉపవాస దీక్షలు వారి భక్తి భావానికి నిదర్శనమన్నారు. గుడివాడలో పురాతనమైన షాహి మసీదులో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ ఆధ్వర్యంలో మసీదు ప్రాంగణంలో మంచి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం అభినందనీయమన్నారు.పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం, సామరస్యానికి ప్రతిక ఇఫ్తార్ విందు అని పేర్కొన్న ఎమ్మెల్యే రాము సమాజంలోని వివిధ వర్గాల వారు కలసి ఈ ఇఫ్తార్ విందులో పాల్గొనడం, ఐక్యతను చాటి చెప్పే సంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్రావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ చాత్రాగడ్డ రవికుమార్ , టిడిపి గుడివాడ అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి,టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ రషీద్ బేగ్ , షేక్ జానీ, షేక్ సర్కార్, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ రఫీ, సయ్యద్ జబీన్, మరీదు రోహిణి,గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, జనసేన నాయకులు సాయన రాజేష్,నాగూర్ భాష, షేక్ షరీఫ్, షాహి మసీద్ కమిటీ అధ్యక్షుడు మొహిద్దిన్ బేగ్, కమిటీ పెద్దలు అబ్దుల్లా బేగ్, మదర్ బేగ్, మొహమ్మద్ బషీర్ బేగ్ బాబర్, అమీర్ బేగ్, వాహెదుల్లా బేగ్, అల్లీ బేగ్, అస్ఫాల్ బేగ్, అబ్దుల్లా బేగ్, ఉస్మాన్ బేగ్ కూటమి నాయకుడు మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటాం

### పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్




పెదన, మార్చి 17( అజయ్ నారగాని - నేటి శుభోదయ) విద్యార్థులకు రుచి,శుచికరమైన భోజనం, అందించాలి నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు.పెదన నియోజకవర్గం: పెదన మండలం ఊరిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈరోజు విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయానికి ఎవ్వరికీ తెలియకుండా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనశాలను పరిశీలించారు.




విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశించారు లేదంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆ తర్వాత భోజనాలు చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ విద్యా బోధన విషయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే టీచర్ల కొరత గురించి ఉపాధ్యాయులను అడిగారు టీచర్ల కొరత, ఇతర సమస్యల గురించి ఒక రిపోర్ట్ కాపీ ఇవ్వాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు.

# రైతు సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తోంది

### పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెదన, మార్చి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం పెదన రూరల్ మండలం పరిధిలో "రైతన్న మీ కోసం" కార్యక్రమాన్ని పెదన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్థానిక అధికారులు కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గున్నారు.



### ప్రముఖ స్వతంత్ర సమరయోధులు శ్రీ శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న

# 100 అడుగుల విగ్రహన్ని ఏర్పాటు చేయాలి






అమరావతి,మార్చి17(నేటి శుభోదయ):ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు,బహుజన వర్గాల ముద్దుబిడ్డ శ్రీ శ్రీ శ్రీ సర్దార్ గౌతు లచ్చన్న 100 అడుగుల విగ్రహన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయలని జై గౌడ సేన జాతీయ సంఘం అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ,రిజిస్ట్రేషన్,స్టాంపు శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మకు మెమోరాండమ్ సమర్పించిడం జరిగినది.సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహంతో పాటు 5 ఏకరాల భూమి కేటయించి దానిలో అయన పోరాటాలు తరువాతి తరాల వారికీ తెలిపేవిధముగా స్మృతి వనము ఏర్పాతు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.ఈ కార్యక్రమశీలో జై గౌడ సేన జాతీయ సంఘం అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్,జై గౌడ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పోలగాని బ్రహ్మం గౌడ్,యువజన విభాగం కార్యదర్శి మోర్ల వేణు గౌడ్,జై గౌడ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రచార కమిటీ అద్యక్షులు పి బాలసాయికుమార్ గౌడ్,జై గౌడ సేన బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత శ్రీనివాస్ గౌడ్,సింహాద్రి శ్రీనివాస్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పల్గోన్నారు.

# రాజానగరం హై స్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ.

### - మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యతపై అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం రాజానగరం హై స్కూల్ను స్థానిక శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ మధ్యాహ్న భోజనం పథకంలో వారికి అందుతున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రతీ విషయం క్షుణ్ణంగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్దతులను కొనియాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం నాణ్యత తెలుసుకుంటూ వారితో కలిసి భోజనం చేసారు. విద్యార్థులకు మంచి భోజనం అందజేస్తున్న ప్రధాన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేసారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియజేయాలని బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నున్న గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమం లో పాల్గొన్న విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

విజయవాడ, మార్చి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సాగును లాభసాటిగా మార్చడమే కాకుండా, దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం మంగళవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతన్నలతో నేరుగా ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల ఖాతాల్లో నిధులు జమ కావడంపై ఆయన ఆరా తీశారు. మెజారిటీ రైతులకు నగదు జమ అయిందని, సాంకేతిక కారణాల వల్ల ఒకటి రెండు చోట్ల నిధులు రాని పక్షంలో వెంటనే అగ్రికల్చర్ ఆఫీసర్లు స్పందించి ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మొదటి రెండు విడతలు పడిన వారికి మూడో విడత కూడా కచ్చితంగా అందుతుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు గడప దగ్గరికే పాలనను తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఈ వారం రోజుల కార్యక్రమాన్ని రూపొందించిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 2,000 తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. 4,000 కలిపి మొత్తం నిధులను పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. గతంలో ప్రకాశం జిల్లా దర్శి, కడప జిల్లా కమలాపురం లో రెండు విడతల కార్యక్రమాలు పూర్తి చేసుకుని, మూడవ విడత నిధుల పంపిణీని గన్నవరం నియోజకవర్గ సరిహద్దు గ్రామమైన సూరంపల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నున్న గ్రామ పెద్ద నాగేశ్వర రెడ్డి ఇంటికి వెళ్తే వ్యక్తిగత పనులు కోరకుండా గ్రామంలోని సాయిబాబా గుడి రోడ్డు వేయాలని కోరడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే 7-8 నెలల్లో నిధులు సమకూర్చుకుని ఈ రోడ్డును పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మడిచర్లలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కాలనీ రోడ్డు పనుల కోసం రూ. 90 లక్షలు కేటాయించి పూర్తి చేశామని, రామవరప్పాడు, నారాయణ అప్పారావుపేట వంటి గ్రామాల్లో



దెబ్బతిన్న రోడ్ల పరిస్థితిని కూడా చక్కనిద్దామని చెప్పారు. అలానే మానికొండ నుంచి తరిగొప్పల వరకు ఉన్న భారీ గోతులను పూడ్చేందుకు నిధులు కేటాయించామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 80% మేర గుంతల పూడ్చివేత పనులు పూర్తయ్యాయని, మిగిలిన 20% కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. కొత్త రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, గన్నవరం మెయిన్ సెంటర్ మరియు దావాజీగూడెం రోడ్ల కోసం కృష్ణా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ. 4 కోట్లు మంజూరు చేయించామని వివరించారు. నున్న గ్రామంలోని రోడ్ల విస్తరణకు రూ. 4.50 కోట్లు కేటాయించాలని మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డిని కోరానని, ఆ నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. రైతు సోదరుల కోసం, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని యార్లగడ్డ వెంకట్రావు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.అనంతరం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ ఉన్న విద్యా వసతులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. విద్యార్థుల చదువుపై ఆసక్తిని పెంచేలా ఆయన పలు ప్రశ్నలు అడిగారు. మీకు ఇష్టమైన సబ్జెక్టు ఏది?, పాఠాలు ఎలా అర్థం అవుతున్నాయి?, భవిష్యత్తులో మీరు ఏ స్థాయికి ఎదగాలనుకుంటున్నారు? అని ఆరా తీశారు. పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయన వారిని ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం ఆహారం అందుతోందా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని రిజిస్టర్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని ఇతర మౌలిక సదుపాయాల గురించి ఉపాధ్యాయులతో చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు, క్లస్టర్ ఇంచార్జి గుజ్జర్లపూడి బాబురావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కలతోటి శ్రీనివాసరెడ్డి, గంపా శ్రీనివాసరావు, మాదు శివరాం ప్రసాద్, బొకినాల తిరుపతిరావు, యార్కరెడ్డి కోటిరెడ్డి, పామర్తి శ్రీనివాసరావు, బేతపూడి ముత్తయ్య, కందుల లీలాకృష్ణ, అంగజాల




శివయ్య, యార్కరెడ్డి వెంకటరెడ్డి, గండికోట సీతయ్య, ఢిల్లీ కోటేశ్వరరావు, తగరం కిరణ్, మేడేపల్లి రమ, సొంగా సంతోష్, పరుచూరి నరేష్, పట్టపు చంటి, చల్లగాలి సునీల్, మాదు మహేష్, బెజవాడ రామకృష్ణ, పావులూరి హనుమంతరావు, భూక్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించను..!

**240 మంది విద్యార్థులకు ఇద్దరే టీచర్లా..**

**అల్పాహారం నాణ్యత పెంచకుంటే చర్యలు తప్పవు..!**

**మౌళిక సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి..**

**కస్తూర్భగాంధీ పాఠశాలలో ఎమ్మెల్యే జూలకంటి ఆకస్మిక తనిఖీ..!**



దుర్గి: విద్యార్దుల పట్ల అలసత్వం వహిస్తే క్షమించను అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిశరాలను పరిశీలించారు. వంటశాల వాతావరణం, మధ్యాహ్న భోజనానికి సిద్దంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి మరి పరిక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ రూమ్ లో రికార్డులను తనిఖీ చేశారు.

### 240 మంది విద్యార్థులకు ఇద్దరే టీచర్లా

పాఠశాల మొత్తం 260 మంది విద్యార్థులకు గానూ 240 మంది విద్యార్దులు హాజరుకాగా.., ఇద్దరు టీచర్లు మాత్రమే పాఠశాల అందుబాటులో ఉండటం, మిగతా టీచర్లు గైహాజరు అవ్వడంపై



ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల డ్యూటీ రికార్డును పరిశీలించి, ఒకే రోజు ఇంతమంది ఎందుకు శెలవులు పెట్టారని అక్కడ అందుబాటులో ఉన్న టీచర్లను ప్రశ్నించారు. ఇంటర్, 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న వేళా.., ఇలా శెలవులు పెట్టి, బాధ్యతరాహిత్యంగా వ్యవహరించడం ఏమిటని నిలదీశారు. టీచర్ల వరుస శెలవులపై జీసీడీవో రేవతికి కాల్ చేసి, పాఠశాలలో నెలకొన్న పరిస్థితిలపై ఫిర్యాదు చేశారు.

### అల్పాహారం నాణ్యత పెంచకుంటే చర్యలు తప్పవు..!

పాఠశాల ఆకస్మిక తనిఖీలో భాగంగా విద్యార్థులతో ఎమ్మెల్యే జూలకంటి నిర్వహించిన ముఖాముఖిలో అల్పాహారం నాణ్యత విషయంపై విద్యార్థులు ఫిర్యాదు చేశారు. దోస, ఉప్మా లాంటి అల్పాహారం రుచికరంగా ఉండటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏంటీ అని వార్డెన్ ను ప్రశ్నిస్తే.., తింటే తినండి లేకుంటే లేదు అని బెదిరించేలా మాట్లాడుతున్నారని వాపోయ్యారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### మౌళిక సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి..!

240 మంది విద్యార్థులకు రెండు బాత్ రూంలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు ఎమ్మెల్యే జూలకంటికి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మిగతా బాత్ రూంల పరిస్థితి ఏంటీ అని అక్కడున్న టీచర్లను ప్రశ్నించారు. మిగతా బాత్ రూంలు రిపేర్లు ఉన్నాయని చెప్పగా.., వెంటనే మరమత్తులు చేయించాలని ఆదేశించారు. ఆర్ డబ్ల్యూఎస్ ఎఈ కి కాల్ చేసి,



రిపేరులో ఉన్న బాత్ రూమ్ లు మొత్తం వినియోగంలోకి రావాలని సూచించారు. ఆహారం, వసతి, ఆహ్లాదకర వాతావరణం, క్రమశిక్షణ వంటి వాటిలో ఎటువంటి లోటు పాఠశాలలో లేకుండా చూసుకున్నప్పుడే నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ ఫలితాలు సాధ్యపడతాయని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రతి కుటుంబానికి తోడుగా ఉంటున్నాం

**- రైతుల ఆస్తులకు పూర్తి భరోసా కల్పిస్తున్నాం**

**- ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్నాం**


**- అన్నదాతలకు ఏడాదికి రూ.20వేలు చెప్పినట్టే ఇచ్చాం**

**- 24 నుంచి 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నాం**

**- విజయవంతంగా సూపర్ సిక్స్ హామీలు అమలుచేసాం : మంత్రి ఆనం**

**-అన్నారెడ్డిపాలెంలో రైతన్నా మీకోసం, మీ భూమి మీ హక్కు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి**

**- రూ.1.68 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి ఆనం**



నెల్లూరు, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) :::

తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటూ, ప్రతి కుటుంబానికి తోడుగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సంగం మండలం అన్నారెడ్డిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన మీ భూమి మీ హక్కు, రైతన్నా మీకోసం కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొని, రైతులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పాస్ పుస్తకాల ద్వారా భూమి యజమానుల పూర్తి వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని, రైతుల భూ హక్కులకు చట్టబద్ధ రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో వలె ముఖ్యమంత్రి ఫొటోలు కాకుండా ప్రభుత్వ రాజముద్రతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన పాసుపుస్తకానికి తమ ప్రభుత్వం రాజముద్రతో పాటు లబ్ధిదారుని ఫొటో, క్యూఆర్ కోడ్, సెక్యూరిటీ లైన్ వంటి భద్రతాపరమైన అంశాలతో ముద్రించిన పాసుపుస్తకానికి వున్న తేడాను మంత్రి



రైతులకు అర్థమయ్యేలా వివరించారు. తమ ప్రభుత్వం ఇస్తున్న పాసుపుస్తకాలు రిజర్వు బ్యాంకు ముద్రించిన కరెన్సీ నోట్ల వలె చట్టభద్రత కలిగినవన్నారు.

### - ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నాం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని తెలిపారు. రైతులకు చెప్పినవిధంగా ఏడాదికి రూ.20వేలు అందించామని మంత్రి ఆనం చెప్పారు. జిల్లాలో 404 రైతుసేవా కేంద్రాల పరిధిలో 161 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 4150 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు ప్రభుత్వానికి విక్రయించగా, 24 నుంచి 48 గంటల్లోనే వారి ఖాతాలకు రికార్డుస్థాయిలో జమ చేశామన్నారు. ఇది రైతులకు ప్రతి విషయంలోనూ అండగా నిలిచే ప్రభుత్వమని పునరుద్ఘాటించారు. తల్లికి వందనం పథకం ద్వారా పిల్లల సంఖ్యకు అనుగుణంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతినెలా కోట్లాది రూపాయల పింఛన్లను క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు భోజనం అందిస్తుందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కోసం ప్రభుత్వమే నిధులు భరిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామస్థాయిలో వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

### - సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి

అన్నారెడ్డిపాలెం గ్రామంలో రూ.168 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. పండుగ వాతావరణంలో కోట్లాది రూపాయల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో రూ.36 లక్షలతో గ్రామ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.69 లక్షలతో తాగునీటి పథకం పనులకు ప్రారంభం పలికారు. పల్లిపాలెంకు రూ.31 లక్షలతో అంతర్గత పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే పల్లిపాలెం వినాయక స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.5 లక్షలతో భూమిపూజ నిర్వహించారు. రూ.8.5 లక్షలతో నిర్మించిన కల్వర్ట్‌ను ప్రారంభించారు. గ్రామ సచివాలయం వద్ద రూ.9 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించగా, అరుంధతివాడలో మరో రూ.9 లక్షల సీసీ రోడ్డుకు కూడా ప్రారంభోత్సవం చేశారు. అలాగే గ్రామస్థుల కోరిక మేరకు మెయిన్ బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు మంత్రి హామీ ఇచ్చారు.

### - రాష్ట్రవ్యాప్తంగా శోభాయమానంగా ఉగాది వేడుకలు

ఈనెల 19 తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని రాష్ట్రవ్యాప్తంగా అత్యంత శోభాయమానంగా నిర్వహించేందుకు అన్ని ఆలయాల్లో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి ఆనం చెప్పారు. ప్రతి ఆలయం కూడా భక్తులతో కళకళలాడేలా ఆధ్యాత్మిక శోభతో తెలుగు సంవత్సరాదిని ఆహ్వానించేలా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కోట్లాది రూపాయలతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని, శ్రీవాణి ట్రస్టు నిధులతో 5వేలకు పైగా ఆలయాలను రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా నిర్మిస్తున్నట్లు చెప్పారు. భక్తులందరూ ఆధ్యాత్మిక భావనతో భగవత్ సాన్నిధ్యంలో ఆనందంగా గడిపేలా ఆలయాలను తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎడిఎ అనిత, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు విస్తార్ విందు ఇచ్చిన ఎంపీపీ.సుంకర శ్రీవల్లీ వీరబాబు.



గోకవరం: జామియా మసీదులో మంగళవారం రంజాన్ పవిత్ర మాసాన్న ముస్లిం సోదరులు 27వ ఉపవాస దీక్షలు నిర్వహించారు రంజాన్ పండుగ పురస్కరించుకుని గోకవరం మండల ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు కు విస్తర్ విందు ఇస్తూ ముస్లిం సోదరులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిష్టగా ఇంటిళ్ల పాలిట కటిక ఉపవాసాలు ఉంటూ.. రంజాన్ మాసంలో ఎన్నో పుణ్య కార్యాలు చేస్తారని. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అంటే ఎంతో మక్కువ ప్రతిరోజు తమ మత గురువ ఇమామ్ ఖురాన్ చదివి రంజాన్ కు సంబంధించిన విషయాలను ఎంతో చక్కగా వివరిస్తారన్నారు. రాత్రి 8 గంటలు దాటిన తర్వాత తరావి అనే నమాజులు చదివి ముస్లిం సోదరులు ఎంతో పుణ్యం పొందుతారన్నారు. 40 రకాతులు నమాజులు ఆచరించి అల్లా కృపకు పాత్రులవుతారని. ఇలా రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేస్తే వారికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇలాంటి రంజాన్ పవిత్రత గురించి తెలుసుకున్న వాళ్లు ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు విందులు అందజేస్తూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ.. ఆప్యాయత అనురాగాలతో మెలుగుతారు. ప్రతిరోజు ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా జామియా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం సెక్రటరీ దాసరి చినబాబు, కాకినాడ జిల్లా వైస్సార్ సీపీ బీసీ సంఘం అధ్యక్షులు సుంకర వెంకట రమణ, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్, జిల్లా వైస్సార్ సీపీ టి.యూ.సి.ఉపాధ్యక్షులు నరాలశెట్టి నరసయ్య, గోకవరం మండల వైస్సార్ సీపీ అధ్యక్షులు బిజ్జి రాజు,గోకవరం వైస్సార్ సీపీ టౌన్ అధ్యక్షులు బాడితబోయిన చిన్న, గోకవరం మండల కమిటి మెంబర్ నందూరి బుజ్జి,వైసీపి గోకవరం టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షులు మచ్చ మురళి, వైసీపీ నాయకులు గంద్రేడ్డి నాని,రాయి జోగరావు,తుమ్మల రామారావు, తలాటి నాగేంద్రడు. మసీదు ప్రెసిడెంట్ సయ్యద్ రబ్బాని,పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసీన వైఎస్ఆర్సిపి నేతలు




(జంగారెడ్డిగూడెం మార్చి 17 నేటి శుభోదయ ప్రతినిధి కోసనం (ప్రేమ్ కిరణ్ ): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణాలు తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడవలసిన ప్రభుత్వం ఈరోజు తిరుమల తిరుపతి పవిత్రతను గాలికి వదిలి చైర్మన్ బిఆర్ నాయుడు లాంటి వారు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న దారుణాలను ప్రశ్నిస్తూ బిఆర్ నాయుడు చైర్మన్ పదవి నుండి తొలగించి శిక్ష పడేలా చేయాలని ఈరోజు ఏలూరు పాత బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేసీన దూలం నాగేశ్వరావు ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జి కంభం విజయ రాజు పోలవరం నియోజవర్గం ఇంచార్జి తెల్లం బాలరాజు మరియు జంగారెడ్డిగూడెం పట్టణ మండల అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా ఓరుగంటి నాగేంద్ర రాష్ట్ర చేనేత విభాగ కార్యదర్శి భావన ఋషి రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కార్యదర్శి గురజాల పార్థసారథి వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా నాయి బ్రాహ్మణ విభాగ అధ్యక్షులు చిప్పాడ నరసింహారావు వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా యువజన విభాగ కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ పార్టీ పిల్లి రామకృష్ణ జుత్తిగ ప్రసాద్ విద్యార్థి విభాగ అధ్యక్షులు పటాన్ పటాన్ ఆరిఫ్ పట్టణ కార్యదర్శి జమీర్ దోరేపల్లి విజయ్ కొయ్య లీలాదర్ రెడ్డి వైయస్సార్సీపి జంగారెడ్డిగూడెం మండల నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# మాతృశ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలకు ఆహ్వానం అందించిన చైర్మన్ రాజు



గోకవరం- ,నేటిసుబోదయ.: గోకవరం గ్రామంలో జరగబోవు గ్రామ దేవత మాతృశ్రీ గుబ్బాలమ్మ జాతర మహోత్సవాలకు హాజరుకావాలని, చల్లని దేవత గుబ్బాలమ్మ ఆశీస్సులు పొందాలని ఆలయ చైర్మన్ ఆచంట రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రముఖులకు ఆహ్వానాలు అందించారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కు, మాజీ ఎంపీ, వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ తోట నరసింహంకు, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కు ఆహ్వానాలు అందించారు. గ్రామ ప్రజల సహకారంతో, సమన్వయంతో ఎంతో సంతోషంగా జరుపుకునే గ్రామ దేవత జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. ఉగాది పర్వదినాన అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఈ కార్యక్రమంలో అతిరథ మహారదులతో పాటు , నాయకులు ,అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆచంటరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గన్రెడ్డి సన్యాసిరావు, వైస్ చైర్మన్ ముప్పిడి నాగేశ్వరరావు, వెన్ను వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిరి వరి విత్తనాలు వల్ల దెబ్బతిన్న పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత నరసింహం



గోకవరం -నేటిసుబోదయ. :మండలం లోని గాదెలపాలెం, తంటికొండ గ్రామాలలో సిరి కంపెనీ వరి విత్తనాలు సూపర్ 66 రకం దెబ్బతిన్న పొలాలను సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీకే కలవచర్ల శాస్త్రవేత్త నరసింహం మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వరి పొలాలను సందర్శించి సదరు పొలాల నమూనాను సేకరించి మారిటేరు పరిశోధన స్థానమునకు పంపించు చున్నామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి , శ్రీ కె రాబర్ట్ పాల్ బుధవారం ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు కోరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయం , కోరుకొండ నందు సిరి సూపర్ 66 వరి విత్తనాలు వేసిన గోకవరం సీతానగరం కోరుకొండ రైతులు, విత్తనాలు అమ్మిన డీలర్ తో సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తారన్నారు. అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా కామరాజుపేట గ్రామం నందు జగ్గంపేట మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అడపా భరత్ ఆధ్వర్యంలో నిర్వహించి రైతన్న మీ కోసం కార్యక్రమం లో



ఎల్నినో ప్రభావం వల్ల వచ్చే జూన్ జూలై ఆగస్టు నెలల్లో వర్షపాతం తక్కువగా ఉంటుందని కావున రైతులంతా ముందస్తు ఖరీఫ్ గాఏప్రిల్ మే నెలలో కురిసే వర్షాలు లకు పిఎండిఎస్ విత్తనాలు లేదా జీలుగా జనుము వంటి వాటిని సాగు చేయవలెనని దీనివలన భూసారం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారిణి రాజేశ్వరి, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ హెల్త్ పాలసీ'తో నేతన్నల ఆరోగ్యానికి భరోసా

**-రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**
**-చేనేత రంగానికి అండగా కూటమి ప్రభుత్వం**
**-ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్**
**8 నెలల్లో ధర్మవరం మెగా క్లస్టర్ ప్రారంభిస్తాం**
**-ధర్మవరంలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు మంత్రి సవిత**
**-ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అవగాహన సదస్సు**
**పాల్గొన్న మంత్రులు సవిత, సత్యకుమార్ యాదవ్**

ధర్మవరం, మార్చి 17 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) నేతన్నల ఆరోగ్య రక్షణకు భరోసా ఇస్తూ యూనివర్సల్ హెల్త్ పాలసీలో వారికి ప్రాముఖ్యతనివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. ధర్మవరం పట్టు చీరకు మరింత ప్రాచుర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.38 కోట్లకు పైగా నిధులతో ఏర్పాటు చేస్తున్న ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నామన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో ఏర్పాటు చేయబోయే మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ పై చేనేత కార్మికుల అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణితో కలిసి పాల్గొని మంత్రి సవిత ప్రసంగించారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ధర్మవరంలో రూ.38 కోట్లకు పైగా నిధులతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఈ క్లస్టర్ ఏర్పాటుతో ఎనిమిది వేల మంది మహిళలకు ప్రత్యక్ష ఉపాధి కలగనుందన్నారు. ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ను ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నామన్నారు. ఈ క్లస్టర్ ఏర్పాటులో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాత్ర కీలకమన్నారు. ఆయన కృషి వల్లే ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటవుతోందన్నారు.

## నేతన్నలకు ఉచిత విద్యుత్

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, మర మగ్గంపై నేసే నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల ఏడాదికి మగ్గం నేతన్నలకు ఏడాదికి రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుందన్నారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యిలు ఇవ్వనున్నామన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేశామని, చేనేత సహకార సంఘాలకు బకాయిలు కూడా చెల్లిస్తున్నామని వెల్లడించారు.



## ధర్మవరంలో ఆప్కో ఏర్పాటు

గతంలో కంచి పట్టు చీరలకు డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ధర్మవరం పట్టు చీరల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు. ధర్మవరం పట్టు చీరలో నాణ్యత, నైపుణ్యాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ఓడీ ఓపీ అవార్డు అందజేసిందని గుర్తు చేశారు. ధర్మవరం పట్టు చీరలకు మరింత ప్రాచుర్యం కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత బజార్లు, ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. 90 శాతం సబ్సిడీపై స్టాండ్ లూమ్స్ అందజేస్తున్నామన్నారు. ధర్మవరంలో చేనేత ఉత్పత్తుల అమ్మకాలు పెంచేలా ఆప్కో షో రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

## గుడ్ మార్నింగ్ చెప్పడం తప్ప చేసిందేమీ లేదు.

గత ప్రభుత్వ హయాంలో గుడ్ మార్నింగ్ ధర్మవరం అంటూ చెప్పడం తప్ప చేసిందేమీ లేదని మంత్రి సవిత విమర్శించారు. ధర్మవరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తామంటూ మోసగించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేనేతలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు తనవంతు కృషి చేశారని మంత్రి సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టీడీపీ ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకులు చిలకం మధుసూదన్, ఇతర కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు విప్తార్ విందు ఇచ్చిన ఎంపీపీ.సుంకర శ్రీవల్లీ వీరబాబు.

గోకవరం: జామియా మసీదులో మంగళవారం రంజాన్ పవిత్ర మాసాన్న ముస్లిం సోదరులు 27వ ఉపవాస దీక్షలు నిర్వహించారు రంజాన్ పండుగ పురస్కరించుకుని గోకవరం మండల ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు కు విస్తర్ విందు ఇస్తూ ముస్లిం సోదరులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో నిష్టగా ఇంటిళ్ల పాలిట కటిక ఉపవాసాలు ఉంటూ.. రంజాన్ మాసంలో ఎన్నో పుణ్య కార్యాలు చేస్తారని. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అంటే ఎంతో మక్కువ ప్రతిరోజు తమ మత గురువ ఇమామ్ ఖురాన్ చదివి రంజాన్ కు సంబంధించిన విషయాలను ఎంతో చక్కగా వివరిస్తారన్నారు. రాత్రి 8 గంటలు దాటిన తర్వాత తరాబి అనే నమాజులు చదివి ముస్లిం సోదరులు ఎంతో పుణ్యం పొందుతారన్నారు. 40 రకాతులు నమాజులు ఆచరించి అల్లా కృపకు పాత్రులవుతారని. ఇలా రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును అందజేస్తే వారికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఇలాంటి రంజాన్ పవిత్రత గురించి తెలుసుకున్న వాళ్లు ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు విందులు అందజేస్తూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ.. ఆప్యాయత అనురాగాలతో మెలుగుతారు. ప్రతిరోజు ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా జామియా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం సెక్రటరీ దాసరి చినబాబు, కాకినాడ జిల్లా వైస్సార్ సీపీ బీసీ సంఘం అధ్యక్షులు సుంకర వెంకట రమణ, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ సెక్రటరీ తోలేటి రాంప్రసాద్, జిల్లా వైస్సార్ సీపీ టి.యూ.సి.ఉపాధ్యక్షులు నరాలశెట్టి నరసయ్య, గోకవరం మండల వైస్సార్ సీపీ అధ్యక్షులు బిజ్జి రాజు,గోకవరం వైస్సార్ సీపీ టౌన్ అధ్యక్షులు బాడితబోయిన చిన్న, గోకవరం మండల కమిటి మెంబర్ నందూరి బుజ్జి,వైసీపి గోకవరం టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షులు మచ్చ మురళి, వైసీపీ నాయకులు గంద్రేడ్డి నాని,రాయి జోగరావు,తుమ్మల రామారావు, తలాటి నాగేంద్రడు. మసీదు ప్రెసిడెంట్ సయ్యద్ రబ్బాని,పాల్గొన్నారు.




# రైతన్న సంక్షేమమే ధ్యేయం క్షేత్రస్థాయిలో 'రైతన్నా మీ కోసం వారోత్సవాలు'

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**

బాపట్ల నేటి శుభోదయమార్చ్ 17 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్నా మీకోసం వారోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా ఈరోజు బాపట్ల మండలం జమ్ములపాలెం గ్రామంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పర్యటించారు. ఇంటింటికీ వెళ్ళి రైతులతో ముఖాముఖి చర్చించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

## ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడిన ముఖ్యాంశాలు:

కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేస్తోంది. గత ప్రభుత్వం కేవలం రూ. 7,500 ఇస్తే, మన ప్రభుత్వం రాష్ట్ర వాటాగా రూ. 14,000 ఇస్తూ రైతులకు అండగా నిలుస్తోంది.

## పంచసూత్రాల అమలు:

సాగును లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం నీటి భద్రత, డిమాండ్ ఆధారిత సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మరియు నేరుగా ఆర్థిక సాయం అనే ఐదు ప్రధాన సూత్రాలతో ముందుకు సాగుతోంది. సాంకేతిక విప్లవం: రైతు చేతికి సాంకేతికతను అందించడమే లక్ష్యంగా డ్రోన్లు, ఏఐ మరియు రోబోటిక్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో ప్రవేశపెడుతున్నాము. రైతులు తమ పంటలను యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చని ఎమ్మెల్యే వివరించారు. రైతు భరోసా: 2026-27 వ్యవసాయ



సంవత్సరానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయి. రైతుల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను విశ్లేషించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తాము.

## కార్యక్రమ విశేషాలు:

ఎమ్మెల్యే గారు స్వయంగా రైతు ఇళ్లను సందర్శించి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాసిన ఆత్మీయ లేఖను మరియు పథకాల వివరాలతో కూడిన బ్రోచర్లను అందజేశారు. రైతుల ఖాతాల్లోకి జమ అయిన రూ. 6,000 (అన్నదాత సుఖీభవ 3వ విడత) నిధుల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, సొసైటీ చైర్మన్ చెన్నుపాటి కిషోర్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు బలరామమూర్తి, స్థానిక నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వెదుళ్ళపల్లి పంచాయితీ అభివృద్ధి అధికారి ను దుర్భాషలాడిన వెదుళ్ళపల్లి విఆర్ఓ ను వెంటనే సస్పెండ్ చేయాలి



బాపట్ల నేటి శుభోదయ మార్చి 17 :ది. 14.03.2026 న రాష్ట్ర ఎలక్షన్ అధికారి ఆదేశాల మేరకు ఓటర్ లిస్టులో డోర్ నెంబర్ సరి చేయుటకు వెదుళ్ళపల్లి బూత్ నెంబర్ 37 బి ఎల్ ఓ గారైన వీఆర్వో దేగల సత్యనారాయణ గారికి ఫోన్ ద్వారా సమాచారము అందించుచుండగా వారు ఈ ఓటర్ లిస్ట్ కి మాకు సంబంధం లేదు మేము తాసిల్దార్ గారు ఆదేశాల మేరకే నడుచుకుంటాము మీరు ఎవరు మాకు పని పురమాయించడానికి అని మహిళా అని కూడా చూడకుండా ఫోన్ లోనే బూతుల పురాణంతో తను ఇష్టను రాజ్యముగా దూషించడం జరిగినది. అంతేకాకుండా మీ యొక్క డిప్యూటీ ఎంపీడీవో గారు మరియు ఎంపీడీవో గారు ఏమి పీక్కుంటారో పీక్కోండి అని నోటికి పట్టని పదజాలంతో దూషించడం జరిగింది . దీనిపై శ్రీయుత జిల్లా కలెక్టర్ గారికి, మరియు జిల్లా పంచాయతీ అధికారి వారికి మంగళవారం బాపట్ల మండలంలోని అందరూ గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు అందరూ కూడా మెమోరాండం సమర్పించడం జరిగినది. దీనిపై బాపట్ల మండలంలోని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి సంఘం చర్చించి సదరు విఆర్ఓ పై విచారణ జరిపి కేసు నమోదు చేయవలసిందిగా కోరుతూ తీర్మానించి ఉన్నారు లేనిచో జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ ఏర్పాటు చేసుకొని విఆర్వో దేగల సత్యనారాయణ పై కేసునమోదు, శాఖాపరమైన చర్యలు తీసుకునే వరకు ఉద్యమము కొనసాగిస్తామని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం వారు తెలియచేయుచున్న డి.దుర్గ దొరబాబు బాపట్ల మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షుడు మరియు ఎస్.కె. కరిముల్లా బాపట్ల మండలం పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి వెదుళ్ళపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి యం.మాణిక్యమ్మ.

## - ఒకే ఒక్కడు సినిమా చూపించాడు

**- 1995 చంద్రబాబుని తలపించిన లోకేష్**



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ " ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: ఒకే ఒక్కడు సినిమా చూశారా? అందులో ఆకస్మిక తనిఖీలు, తప్పుచేసిన అధికారుల స్పాట్ సస్పెన్షన్లు, ఇవన్నీ 1995 సమయంలో సీఎం చంద్రబాబు పాలనాశైలిని అనుకరిస్తూ తీసిన సినిమా అని అందరికీ తెలుసు. ఇన్నేళ్ల తరువాత ఆయన కొడుకు వచ్చాడు. ఆకస్మిక తనిఖీలతో హడలెత్తించాడు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో భోజనం బాగాలేదంటూ హెడ్మాస్టర్ జాన్ పథకం ప్రకారం పిల్లలతో వీడియో తీయించి మీడియాకు వదిలారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, పిల్లలకు పెట్టే భోజనం రుచి, శుచి, పోషకవిలువలు తగ్గితే సహించేది లేదని హెచ్చరించారు. ఇది జరిగి వారం అయిపోయింది. మంగళవారం ఉదయం మంగళగిరి సమీపం చినకాకానిలోని మయూరి టెక్ పార్క్ భవనం ఐదో అంతస్తులో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అక్కడి నుంచి మంత్రి



షెడ్యూల్ ప్రకారం వెళ్లాల్సిన వైపు నుంచి కాన్వాయ్ మరో వైపునకు వెళ్తోంది. అందరిలో ఆందోళన వేగంగా వెళ్లే కాన్వాయ్ లో మంత్రి వాహనాన్ని ఇతర వాహనాలు అనుసరించాయి. మధ్యాహ్నం భోజనం బాగాలేదని పిల్లలు చెప్పిన మైలవరం తారకరామానగర్ మండలపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు మంత్రి చేరుకున్నారు. పిల్లలతో నేరుగా మాట్లాడారు. సమస్యలు తెలుసుకున్నారు. ఇంట్లో మన పిల్లలకు పెట్టే భోజనానికి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటామో, అంతకంటే నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని, ఏ మాత్రం క్వాలిటీ తగ్గినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. భోజనం బాగాలేకపోతే ఎలా ఫిర్యాదు చేయాలో పిల్లలకు చెప్పారు. విద్యార్థులకు పెట్టే భోజనం మంత్రి రుచి చూశారు. హఠాత్తుగా పాఠశాలలో ప్రత్యక్షం కావడంతో మండలం నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకూ షాక్ అయ్యారు. ఒకరి నుంచి ఒకరికి ఫోన్లు మోగుతూనే ఉన్నాయి. నాకు తెలియదు, నాకు చెప్పలేదంటూ ఒకరినొకరు నిందించుకున్నారు. రాష్ట్రం అంతా పాఠశాలల్లో ఒకటే కలకలం. మంత్రి వచ్చేంతవరకూ ఆ సమాచారం తెలియకపోవడంతో మీడియా కూడా హడావిడిగా బ్రేకింగులు వేసుకుంది.

## నేడు దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం..!



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 17; నేటి శుభోదయ:స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో దివ్యాంగుల ఉచిత బస్ ప్రయాణ వసతి కల్పించేలా కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించనున్నారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో జెండా ఊపి దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రారంభించి, వారితో కలిసి ప్రయాణం చేస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

## 'రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి..'




**బొల్లెద్దుపాలెం 'రైతన్న మీ కోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె.);రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న :'రైతన్న మీకోసం' కార్యక్రమం కోరుకొండ మండలంలోని బొల్లెద్దు పాలెం గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే వ్యవసాయ సహాయ సంచాలకులు డి శ్రీనివాసరావు, డాట్ సైంటిస్ట్ నరసింహారావు, వ్యవసాయ అధికారిని డి.రామ తులసి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.. 'రైతన్న మీకోసం' అనే కార్యక్రమాల ద్వారా ఈ



వారోత్సవాలలో ప్రతి రైతు ఇంటికి ప్రభుత్వ పథకాలు అమలు గురించి తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయ సంకల్పమైనటువంటి ఐదు సూత్రాల గురించి ప్రతి రైతులకు వివరిస్తూ, అలాగే వారికున్న అవసరాలను తెలుసుకుంటున్నామన్నారు. ఏ విధమైనటువంటి ఎరువుల కొరత విత్తనాల కొరత ఏ సమస్య లేకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని బాధిత కుటుంబానికి అందజేత



నేటి శుభోదయ డోన్ నియోజకవర్గ ప్రతినిధి :డోన్ పట్టణంలోని ఇందిరా నగర్ చెందిన టీడీపీ కార్యకర్త నూర్ భాష రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించబడింది. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పార్టీ సభ్యత్వంగా తీసుకున్న రూ.100 భీమా పథకం ద్వారా లభించిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంలో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,ఈ ఆర్థిక సహాయం మీ కుటుంబానికి కొంతమేర ఊరట కలిగిస్తూ,భవిష్యత్తులో ధైర్యంగా జీవించేందుకు తోడ్పడుతుంది" అని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం తమకు అత్యంత ముఖ్యమని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తమ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ నిధి టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అందించబడినదని, ఇది పార్టీ చేపట్టిన ఒక మానవీయ చర్యగా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ఏపీకి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ

**- పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ పెంచేలా కార్యాచరణ**

**- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**




అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ ఉంటే అదనంగా మరో 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ విశాఖలో అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ సహా వివిధ అంశాలపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఏపీలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవని సీఎం స్పష్టం చేశారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్ప కాలికంగా ఉత్పత్తి పెంచటంతో పాటు పంపిణీ కూడా మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ ల స్టాక్స్ లభ్యతను కూడా తెలుసుకోవాలని సూచించారు.

### - పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తృతికి చర్యలు

ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్డ్ గ్యాస్ కనెక్షన్లు, నెట్వర్క్ పెంపు పైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ మరింతగా విస్తరించే అంశంపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్, పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్ జీని ఏపీకి కేటాయించేలా చేసుకుని 2 సీజన్లలో పైప్ ద్వారా కొండపల్లి వరకూ తీసుకు రాగలిగామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎనర్జీ ట్రాన్సిషన్ జరిగేలా వ్యయం తక్కువ అయ్యే ఇంధనాన్ని వినియోగదారులకు అందించాల్సి ఉందని స్పష్టం చేశారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మేఘా గ్యాస్ లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని అధికారులు వివరించారు. 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం సీఎన్జీ, పీఎన్జీ నెట్వర్క్ ను మరింత విస్తృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అమరావతితో పాటు పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల ను పెంచేందుకు వీలుగా పెట్రోలియం కంపెనీలు కూడా సహకరించేలా కేంద్రంతో సంప్రదింపులు చేయాలన్నారు.

### - త్వరలో ఏపీ వన్ యాప్ ద్వారా సేవలు

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని సీఎం సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్ కింద వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్ ను యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్ యాప్ ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. డేటా లేక్, అవేర్ ను ప్రభుత్వ శాఖలు ఏమేరకు వినియోగించుకున్నది గుర్తించాలని సీఎం సూచించారు. వేసవిలో అవేర్ ద్వారా సమాచారం తీసుకుని తాగునీరు, హీట్ వేవ్స్, పశుగ్రాసం సహా వివిధ అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మహిళలపై నేరాలు, డ్రగ్స్ నియంత్రణ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేలా ప్రజల్లో విస్తృతమైన మార్పు వచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. గ్రామాల్లో వ్యర్థాలను తొలగించి చెత్తను వర్గీకరించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలను సర్క్యులర్ ఎకానమీకి వెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, పంచాయితీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, సురేశ్ కుమార్, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, వివిధ పెట్రోలియం కంపెనీలు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులు హాజరయ్యారు.

# తిరుపతి ఘటనపై బాపట్ల జిల్లా వైసిపి నిరసన ప్రదర్శన

**బి ఆర్ కె నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ చైర్మన్ పదవిని తొలగించాలి:**

**ప్రశ్నించు వారిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య:**

**ఈ రాష్ట్రం ను ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలోకి వచ్చే విధంగా బుద్ధి కలగచేయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి: వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున వెల్లడి:**



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 17 :రాష్ట్ర చరిత్రలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన విలువలకు తూట్లు పొడుస్తూ, వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి కలగాలని బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఇన్చార్జులు తో కలిసి నిరసనలు తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గ కార్యాలయం నుండి ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి రాష్ట్రాన్ని కాపాడండి నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ప్రజాస్వామ్య బద్ధమైన బుద్ధి కలగాలని వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మెరుగు నాగార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన సాగుతుంది అని నిదర్శనంగా ప్రశ్నించిన మహిళలపై అట్రాసిటీ కేసులు పెట్టడం దుర్మార్గపు చర్యగా భావిస్తున్నామన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు చేసే తప్పులను కప్పించుకొని ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. అదేవిధంగా మహిళలపై కేసులు కట్టే విష సంస్కృతి మన రాష్ట్రంలోనే జరగడం దురదృష్టకరమన్నారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థాన కమిటీ చైర్మన్ బిఆర్ నాయుడు వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేవుని ప్రతిష్టతకు భంగం కలగకుండా తగు చర్యలను చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నమనీ వైఎస్ఆర్సిపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఆరు నియోజకవర్గాల ఇన్చార్జిలు మాట్లాడుతూ, రాజకీయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనలేక దేవుని యొక్క ప్రతిష్టను భంగపరచడం సరైన విధానం కాదని తెలిపారు. బి ఆర్ నాయుడు శ్రీ వెంకటేశ్వర ని సన్నిధిలో పనిచేసే అర్హతను కోల్పోయారని, అటువంటి వ్యక్తిని ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని వాపోయారు. వైఎస్ఆర్సిపి ప్రజలకు అండగా నిలబడి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మాజీ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, చీరాల నియోజకవర్గ పరిశీలకు లు మోదుగుల బస్సు పున్నారెడ్డి, రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ పిటా నాగ మోహన్, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అశోక్ బాబు, పర్చూరు, అద్దంకి నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, బాపట్ల నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధ్యక్షులు కార్యక్రమంలో పాల్గొన్నారు....

# రైతు సంక్షేమమే ధ్యేయం అన్నదాతకు అండగా మన ప్రభుత్వం

నేటి శుభోదయ డోన్ నియోజకవర్గ ప్రతినిధి :ప్యాపిలి పట్టణం 8వ వార్డులో అన్నదాత సుఖీభవ పథకంపై విస్తృత ప్రచారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ మూడో విడత కింద ప్రతి రైతు ఖాతాలో ₹6,000 జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని, ప్యాపిలి పట్టణంలోని 8వ వార్డులో ఘనంగా ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి రాజా రేణుక మాట్లాడుతూ రైతు రాజు కావాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి ₹20,000



పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పిన చంద్రబాబు గారు, ఇప్పుడు మూడో విడతగా ₹6,000 విడుదల చేసి రైతుల్లో భరోసా నింపారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.అలాగే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ రాజా నారాయణ మూర్తి, మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తూ, సాగు ఖర్చుల భారం తగ్గించేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా, ఇలాంటి పథకాలతో నేరుగా లబ్ధి చేకూరుస్తోంది. ఈ ప్రచారంలో మాజీ ఎంపీటీసీ శ్రీ చల్లా వీరాంజనేయులు గారు మరియు యువజన నాయకులు శ్రీ చల్లా అనుదీప్ కుమార్ గారు చురుగ్గా పాల్గొని, వార్డులోని ప్రతి రైతుకు పథకం వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజా రేణుక చైర్మన్, డోన్ మార్కెట్ యార్డ్,రాజా నారాయణ మూర్తి మాజీ చైర్మన్, మార్కెట్ యార్డ్, చల్లా వీరాంజనేయులు మాజీ ఎంపీటీసీ, శ్రీ చల్లా అనుదీప్ కుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు, ఉరావుల తిమ్మరాజు ప్రముఖ రైతు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు రైతులు మరియు గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాయ్ ఫ్రెండైనా ఉండాలి..బ్యాగ్రౌండ్ ఐనా ఉండాలి

## సినిమా ఛాన్సులపై పవన్ హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు

చలనచిత్ర రంగంలో తారలుగా రాణిం చాలని చాలా మందికి ఉంటుంది. అయితే అది అందరి వల్లా సాధ్యపడేది కాదు టాలెంట్ మాత్రమే ఉంటే చాలదు ఇంకా చాలా చాలా ఉండాలి. అలాంటి వాటిలో ఇటీవల బాగా చర్చనీ యాంశం అవుతున్న విషయం సినీ పరిశ్రమలో అప్పటికే స్థిరపడిన కుటుంబాలు, వారికి సంబంధీకులకే తప్ప బయటివారికి అండా దండా లభించవనేది. అందువల్లే బయటివారికి సినిమా రంగంలో అంత త్వరగా అవకాశాలు రావని, ఏదోలా వచ్చినా సక్సెస్ అయినా కూడా స్థిరపడడం కష్టమేనని బయటి నుంచి ఆ రంగంలోకి వచ్చిన వారి ఆరోపణ. అలా ఆరోపిస్తున్నవారిలో తాజాగా సీనియర్ నటి అమీషా పటేల్ కూడా చేరింది. కహెూనా ప్యార్ హై సినిమాలో హృతిక్ రోషన్ తో పాటు తెరంగేట్రం చేసిన ఈ నటి ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. పవన్ కళ్యాణ్ సరసన బద్రి, నాని, నరసింహుడు, పరమవీర చక్ర..సినిమాలతో తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఆ తర్వాత అకస్మాత్తుగా సినిమాలకు దూరమైన అమీషా ఐదు సంవత్సరాల విరామం తర్వాత 2023లో సన్నీ డియోల్, ఉత్కర్ష్ శర్మతో కలిసి గదర్ 2 చిత్రంతో తిరిగి తెరపైకి వచ్చింది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర రూ.686 కోట్లు వసూలు చేసి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత ఆమె చివరిగా 2024లో విడుదలైన తౌబా తేరా జల్వా చిత్రంలో కనిపించింది. ఈ చిత్రానికి విమర్శకుల నుంచి ప్రతికూల సమీక్షలు వచ్చాయి, కానీ అమీషా నటనకు మాత్రం ప్రశంసలు లభించాయి. ఆ తర్వాత మళ్లీ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి అమీషా ఇంతవరకూ ప్రకటించలేదు. ఎన్ని హిట్ సినిమాల్లో చేసినా అమీషాకు రావాల్సినంత స్టార్ డమ్ రాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను టాప్ హీరోయిన్ కాకపోవడానికి కారణమైన సినిమా పరిశ్రమ పరిస్థితులపై నిర్మొహమాటంగా తన అభిప్రాయాల్ని వ్యక్త పరచింది. తన మనస్తత్వం కారణంగా సినీ పరిశ్రమ లోపలి వ్యక్తులు తనను ఇష్టపడరని అమీషా చెప్పింది, సినీరంగంలో రాణించాలంటే ఏదో ఒక శిబిరానికి చెందిన వారై ఉండాలంది. ‘ నేను శిబిరాలకు చెందినదానిని కాదు, వారితో పంచుకోవడానికి నాకు దురలవాట్లు లేవు. మందు తాగను, సిగిరెట్ త్రాగను లేదా పని కావాలని మస్కా-లగావో (కాకాపట్టడం లాంటివి) చేయను నా అర్హత ప్రకారం నాకు ఏది దొరికితే అది నాకు లభిస్తుంది. ఆ కారణంగా వారు నన్ను ఇష్టపడరు. అయినా సరే నేను లొంగిపోను.’ అంటూ తేల్చి చెప్పేసింది. తనకు తొలి చిత్రం అవకాశం కూడా అతి కష్టమ్మీద వచ్చిందని అంది. ‘కహెూ నా... ప్యార్ హై’ సినిమా కోసం తాను మొదటి ఎంపిక కాదని, తొలుత కరీనా కపూర్ ను ఎంచుకున్నారని తెలిపింది. అయితే నిర్మాత రాకేష్ రోషన్ కు



కరీనా కపూర్‌తో విభేదాలు వచ్చాక ఆమె ప్రవర్తన పట్ల అసంతృప్తి వచ్చిన కారణంగా ఆమెను ఆ సినిమా నుంచి తొలగించిన తర్వాత మాత్రమే తనకు ఆ అవకాశం వచ్చిందని ఆమె గుర్తుచేసుకుంది. పరిశ్రమ లో సన్నిహితుడో, భాగస్వామి లేనప్పుడు ఒంటరిగా అందులో ఇమడడం చాలా కష్టం అంటోందామె. ‘సినిమా పరిశ్రమకు చెందిన ఓ బాయ్‌ఫ్రెండ్ లేదా ఒక భర్త లేనప్పుడు ఆ అమ్మాయి పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. మీరు పవర్ ఫుల్ కపుల్‌గా లో ‘సగం’ కానప్పుడు రాణింపు చాలా కష్టం. ఎందుకంటే మీకు మద్దతు ఇచ్చే వ్యక్తులు ఉండరు. మిమ్మల్ని సమర్థించడానికి ఎటువంటి కారణం లేదు కదా ఆఫ్టాల్.. మీరు బయటి వ్యక్తి.” అంటూ ఆమె వ్యాఖ్యానించింది.



ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

# ‘ఏఐ’ ముద్ర..పడాల్సిందే

పాదించిన పార్లమెంటరీ కమిటీ డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలు ప్రపంచాన్ని కలవర పెడుతున్న అతిపెద్ద సమస్య. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) ఉపయోగించి రూపొందించే ఈ కంటెంట్ విషయంలో మన దేశం కఠిన నియమాలు తీసుకొచ్చే దిశగా అడుగులు వేస్తోంది. నకిలీ సమాచార వ్యాప్తిని అరికట్టే లక్ష్యంతో పార్లమెంటరీ కమిటీ కొత్త నిబంధనలను ప్రతిపాదించింది. వీడియోలను రూపొందించే కంటెంట్ క్రియేటర్లకు లైసెన్స్ తోపాటు.. వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వెల్లడించే లేబులింగ్ వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. కమ్యూనికేషన్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించి.. లోక్‌సభ సభ్యుడు నిషికాంత్ దూబే నేతృత్వంలో ఏర్పాటుచేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవలే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఒక ముసాయిదా నివేదికను సమర్పించింది. నకిలీ వార్తలను వ్యాప్తి చేయడానికి ఏఐని ఉపయోగించే వ్యక్తులు లేదా కంపెనీలను గుర్తించి, విచారించడానికి కఠినమైన సాంకేతిక, చట్టపరమైన నియ మాలను అమలు చేయాలని కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ఈ ప్రతిపాదనలు కార్యరూపంలోకి వస్తే.. భారత్‌లో కంటెంట్ క్రియేటర్స్ ఏఐని ఉపయోగించే విధా నం పెద్ద ఎత్తున మారుతుందని, అలాగే పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నది నిపుణుల మాట. ఏఐతో రూపొందిన తప్పుడు సమాచారం విషయంలో శిక్షా నిబంధనలను సవరించాలని, జరిమానాలను పెంచాలని కమిటీ తన నివేదికలో కోరింది. ‘ఏఐతో అభివృద్ధి చేసినట్టు తెలిపే సమాచారంతో వీడియోలు, చిత్రాలు, ఇతర అంశాలను ప్రజలు సులభంగా గుర్తించగలుగుతారు. అంతేకాకుండా నకిలీ వార్తలను వ్యాప్తి చేసిన బాధ్యులను సులభంగా పట్టుకోవచ్చు’ అని కమిటీ తెలిపింది.



మీడియాకు విన్నపం

నకిలీ వార్తలను కట్టడి చేసేందుకు బలమైన అంతర్గత రక్షణ చర్యలను చేపట్టాలని మీడియా సంస్థలను కూడా పార్లమెంటరీ కమిటీ కోరింది. సమాచారం నిజమేనా కాదా అన్నది తెలుసుకునే కఠిన తనిఖీ వ్యవస్థ, వార్తా ప్రసారంలో నాణ్యత, కచ్చితత్వం ప్రమాణాలను కాపాడే అంబుడ్స్‌మన్ ను నియమించాలని సూచించింది. మోసపూరిత కంటెంట్ సులభంగా వైరల్ అయ్యే యుగంలో ప్రజల విశ్వాసాన్ని కొనసాగించడానికి ఇలాంటి చర్యలు చాలా అవసరమని అభిప్రాయపడింది. డీప్‌ఫేక్ సంబంధిత సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది. నకిలీ ప్రసంగాలను అడ్డుకోగలబీ డీప్‌ఫేక్ వీడియోలు, చిత్రాలను గుర్తించగల సాధనాలను అభివృద్ధి చేయడానికి రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

నమ్మదగినవిగా మారతాయి

కంటెంట్ అభివృద్ధి విషయానికొస్తే ప్రతిపాదిత నిబంధనలు.. క్రియేటర్లను అడ్డుకునే ప్రయత్నం ఎంత మాత్రమూ కాదనీ, వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది నిపుణుల మాట. క్రియేటర్లు చేయాల్సిందల్లా తమ వీడియోలు, చిత్రాలను ఏఐతో రూపొందించినట్టు వీక్షకులకు కనిపించేలా వెల్లడించాలి. ఏఐతో రూపొందిన కంటెంట్‌తో నకిలీ వార్తలను వ్యాప్తి చేసే, పెట్టుబడి పెట్టే సృష్టికర్తలు, కంపెనీలను అడ్డుకోవడమే ఈ నిబంధనల లక్ష్యం. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందితే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందరికీ మరింత పారదర్శకంగా, నమ్మదగినవిగా మారతాయి.

10 కోట్లకు పైగా చానళ్లు

భారత్‌లో 10 కోట్లకు పైచిలుకు యూట్యూబ్ చానళ్లు ఉన్నట్టు సమాచారం. అయితే ఇందులో 7 లక్షల మంది క్రియేటర్లు మాత్రమే ఆదాయార్జన చేస్తున్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. ఈ సామాజిక మాధ్యమాలను వేదికలుగా చేసుకుని కోట్లాది మంది కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. రోజూ కోట్లాది వీడియోలు, చిత్రాలు పోస్ట్ చేస్తుంటారు. ఇంతటి విశాలమైన సామాజిక మాధ్యమాల ప్రపంచంలో తప్పుడు సమాచారం కట్టడి ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ పార్లమెంటరీ కమిటీ నిబంధనలు కఠినంగా అమలైతే కొంతైనా మార్పు రావడం ఖాయం అన్నది నిపుణుల మాట. భారత్‌లో కట్టడి చేస్తాం సరే.. అంతర్జాతీయంగా వచ్చి పడే కంటెంట్‌ను ఎలా నియంత్రిస్తారన్నది ముందున్న సవాల్. సాధారణంగా సినిమా ప్రారంభంలో ‘చిత్ర నిర్మాణంలో జంతువులకు, పక్షులకు ఎలాంటి హానీ చేయలేదని, గ్రాఫిక్స్ ఉపయోగించాం’ అని ఓ ప్రకటన ఇస్తారు. అదే తరహాలో ఇప్పుడు.. కంటెంట్ ఏఐతో సృష్టించినట్టు వెల్లడించాల్సి ఉంటుంది. ఏఐతో కంటెంట్ సృష్టించినట్టుగా వెల్లడించాలన్న తప్పనిసరి నిబంధన చైనాలో ఉంది. యూరోపియన్ యూనియన్ గతేడాది ఏఐ యాక్ట్‌ను అందుబాటులోకి తెచ్చి దశలవారీగా అమలు చేస్తోంది.

## ట్రెడిషనల్ లుక్ లో హీట్ పెంచుతున్న పాయల్.. నడుము వయ్యారాలతో!

సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ వాడకం పెరిగిపోయిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా తమ ఉనికిని చాటుకోవడానికి నిత్యం శ్రమిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే జూనియర్లను మొదలుకొని సీనియర్ స్టార్ హీరోయిన్ల వరకు ప్రతి ఒక్కరు తమ అందాలు ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకొని అటు దర్శక నిర్మాతల దృష్టిలో పడుతున్నారని చెప్పవచ్చు.. ఈ క్రమంలోనే అవకాశాల కోసం మరో హీరోయిన్ ట్రెడిషనల్ లుక్ లో కనిపిస్తూనే తన అందాలతో హీట్ పెంచుతోంది. ఆమె ఎవరో కాదు పాయల్ రాజ్ పుత్.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే ఈమె.. గత రెండు మూడు రోజులుగా ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే తాజాగా ప్రత్యేకంగా డిజైన్ చేసిన పింక్ కలర్ లెహంగా ధరించి.. దానికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ స్లీవ్ లెస్ డీప్ వీ నెక్ బ్లౌజ్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా బ్లౌజ్ లెహంగా మధ్య నడుమును హైలైట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ట్రెడిషనల్ లుక్ అంటూనే హాట్ లుక్ లో అందాలను ఆరబోస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ ముద్దుగుమ్మ అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. మొత్తానికైతే పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు మరింత వైరల్ గా మారు తున్నాయి. పాయల్ రాజ్ పుత్ విషయానికి వస్తే.. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంప తులకు జన్మించారు. ఈమె తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఇటీవలే పాయల్ తన తండ్రిని కోల్పోయారు. ప్రస్తుతం తల్లితో కలిసి ఉంటున్నారు. చిన్ననాటి నుండే నటనపై మక్కువ ఉండడంతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగు పెట్టింది. అలా పాయల్ హిందీ టెలివిజన్ సీరియల్ తో పాటు పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.. 2018లో తెలుగు సినిమా ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో కార్తికేయ హీరోగా వచ్చిన ఈ సినిమాలో పాయల్ ఒకవైపు హీరోయిన్గా నటిస్తూనే.. మరొకవైపు విలన్ గా చేసి తన నటనతో అబ్బురపరిచింది. ఆర్ఎక్స్ 100 సినిమాతో భారీ క్రేజ్ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఒకవైపు పంజాబీ, హిందీ చిత్రాలలో నటిస్తూనే మరొకవైపు తెలుగులో ఎన్టీఆర్:కథానాయకుడు, సీత, ఆర్డిఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, తీస్ మార్ ఖాన్, జిన్నా, మాయ పేటిక వంటి చిత్రాలలో నటించింది. ఇక చివరిగా మంగళవారం సినిమాలో నటించి ఒక్కసారిగా భయపెట్టేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం తమిళ్ లో కూడా సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.

## బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి. మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు. కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని ‘ఇచట వాహనములు నిలుపరాదు’ అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత ‘ఖిలాడి’, ‘హిట్ 2’, ‘గుంటూరు కారం’ వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.





# ‘స్పైడర్’ ఫెయిల్..
## ఎప్పుడూ లేనంత బాధ అనుభవించా



ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉన్న రకుల్ ప్రీత్‌సింగ్ ఒకప్పుడు మన టాలీవుడ్ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. మన హీరోల్లో ఉండే ప్రత్యేకతలను వెల్లడించారు. తనకు గుర్తింపు రావడానికి తెలుగు సినిమానే కారణమన్నారు. అలాగే తన కెరీర్‌లో ‘స్పైడర్’ ఊహించని అనుభవాన్ని ఇచ్చిందన్నారు. “నేను టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించాను. వరుసగా 8,9 హిట్స్ వచ్చాయి. కానీ, ‘స్పైడర్’ ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. అంచనాలు తారుమారైనప్పుడు ఎంత బాధ ఉంటుందో ఆ సినిమాతో అనుభవించాను. దాన్ని ఒక పాఠంగా భావించాను” అని రకుల్ తెలిపారు. అప్పటి నుంచి స్క్రిప్ట్ ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మన హీరోల గురించి రకుల్ ఏమన్నారంటే..

“ఎన్టీఆర్: సహజ నటుడు. మంచి డ్యాన్సర్. ఆయనకు రిహార్సల్స్ చేయాల్సిన అవసరం లేదు. ఎంత కష్టమైన స్టెప్ అయినా క్షణాల్లో నేర్చుకుంటారు. అల్లు అర్జున్: బన్నీ ఎప్పుడూ తెలుగు ఇండస్ట్రీని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని ఆలోచిస్తూ ఉంటారు. టీమ్ వర్క్‌ను ప్రోత్సహిస్తారు. అది చాలా గొప్ప లక్షణం.

రామ్ చరణ్: ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. సెట్‌లో సరదాగా ఉంటారు. పెద్ద స్టార్ అయినప్పటికీ అందరితో సరదాగా ఉంటారు. మహేశ్ బాబు: మహేశ్ కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. పిల్లలతో ఆయన వ్యవహరించే తీరే ఆయనేంటనేది చెబుతుంది. మనసున్న మనిషి. ఫ్యామిలీని, కెరీర్‌ను రెండింటినీ చక్కగా బ్యాలెన్స్ చేస్తారు” అని రకుల్ పంచుకుంది. ఈ హీరోలందరితో రకుల్ నటించిన విషయం తెలిసిందే. ఎన్టీఆర్‌తో కలిసి ‘నాన్నకు ప్రేమతో’లో కనిపించారు. అల్లు అర్జున్ సరసన ‘సరైనోడు’తో మెప్పించారు. రామ్ చరణ్ సరసన ‘ధృవ’, మహేశ్ బాబుతో ‘స్పైడర్’లో నటించారు.

